# న్యూస్-9®

సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

news9telengana@gmail.com www.news9-india.com





పేజీలు : 06 ఆదివారం 14 సెప్టెంబర్ 2025


# తెలంగాణ జిల్లాల అనుబంధం

## యాజమాన్యం హామీలు మట్టిపాలు

☞ స్ట్రక్చర్ కమిటీని బహిష్కరించిన ఏఐటీయూసీ



భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో సెప్టెంబర్ 13(న్యూస్-9): సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ సి ఏం డి స్థాయి స్ట్రక్చర్ కమిటీ సమావేశాన్ని బహిష్కరించింది. యాజమాన్యం ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం, కీలక నిర్ణయాలపై సర్క్యులర్‌లు జారీ చేయకుండా జాప్యం చేయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేసింది. శుక్రవారం ఉదయం ఏఐటీయూసీ కొత్తగూడెం బ్రాంచ్ నాయకులు ఏరియాలోని అన్ని మైన్లు, విభాగాల్లో గేట్ మీటింగ్స్ నిర్వహించారు. సమావేశంలో కార్మికులకు యాజమాన్యం మొండి వైఖరిని వివరించారు. ఏఐటీయూసీ ప్రధాన ఆరోపణలు, మారుపేర్ల సమస్య పరిష్కారం జాప్యం, సర్క్యులర్‌లు ఇవ్వకపోవడం, సొంత ఇంటి పథకం అమలు ఆలస్యం, మెడికల్ బోర్డు నిర్వహించకపోవడం వల్ల కార్మికుల పిల్లల భవిష్యత్తు దెబ్బతింటోందని ఆరోపణ, లాభాల్లో 35% వాటా కార్మికులకు ఇవ్వాలనే డిమాండ్, ఇన్కమ్ టాక్స్ పెర్క్స్ విషయంలో అన్యాయం, కొత్త ట్రాన్స్ఫర్ పాలసీతో కార్మికులకు ఇబ్బందులు, ఈ పి ఆపరేటర్ ప్రమోషన్ పాలసీపై సర్క్యులర్ రాకపోవడం, డిస్మిస్ కార్మికులకు మరో అవకాశం ఇవ్వాలనే విజ్ఞప్తి, కాంట్రాక్ట్ కార్మికులకు హైపవర్ వేతనాలు ఇవ్వాలని డిమాండ్, ఓవర్మన్ ప్రమోషన్ పాలసీ అమలు చేయకపోవడం, క్లర్క్ పోస్టుల భర్తీ ఆలస్యం, ఎన్%-%1 ప్లే దే విధానం రద్దు చేసి పాత విధానాన్ని కొనసాగించాలని డిమాండ్, ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి మల్లికార్జున్ రావు, సహాయ కార్యదర్శి గట్టయ్య, వైస్ ప్రెసిడెంట్ కతర్ల రాములు, కార్యదర్శులు సందేబోయిన శ్రీనివాస్, ఎస్. నాగేశ్వరరావు, గుమ్మడి వీరయ్య, మధు కృష్ణ, శ్రీనివాస్ కమల్ తదితరులతో పాటు సీనియర్ నాయకులు బండారి మల్లయ్య, మండల రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ బుగులు వేంకటేశ్వర స్వామి వార కళ్యాణం.

- ఎంపిడీఓ సమావేశ హాల్ లో ఉపాధ్యాయ దినోత్సవం



స్టేషన్ ఘనపూర్, సెప్టెంబర్ 13,(న్యూస్-9): భాద్రపద మాసం షష్ఠి శనివారం పురస్కరించుకుని చిల్పూర్ మండల కేంద్రంలోని శ్రీ బుగులు వేంకటేశ్వర స్వామివారి వార కల్యాణం ఘనంగా, అంగ రంగ వైభవంగా నిర్వహించారు. భాద్రపద మాసం మూడవ శనివారం కావడంతో స్వామి వారి వార కళ్యాణము వేదమంత్రోచరణలతో అర్చకులు అత్యంత వైభవంగా నిర్వహించారు.స్వామి వారి కల్యాణానికి వివిధ గ్రామాల నుండి పట్టణాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, ధర్మకర్త మండలి సభ్యులు రత్నాకర్ రెడ్డి, గణగోని రమేష్,గోలి రాశేఖర్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం ఆలయ ఆలయ కార్యనిర్వహణాధికారి లక్ష్మీ ప్రసన్న ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది , కార్యక్రమంలో సూపరిండెంట్ వెంకటయ్య, ముఖ్య అర్చకులు బ్రాహ్మణపల్లి రవీందర్ శర్మ, అర్చకులు సౌమిత్రి శ్రీరంగాచార్యులు, కృష్ణమాచార్యులు మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. కళ్యాణానికి హాజరైన భక్తులకు హైదరాబాద్ వాస్తవ్యులు సంతోష్ రెడ్డి, సంధ్యారాణి, ఆర్యాన్ష్ రెడ్డి హారిక ల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## కక్ష్య సాధింపు చర్యలు దారుణం.

☞ సాక్షి ఎడిటర్, జర్నలిస్టులపై కేసులు సరికాదు..

☞ పత్రికా స్వేచ్ఛ రాజ్యాంగం కల్పించిన హక్కు

☞ అందోలు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రాంబాబు.



న్యూస్ 9, సెప్టెంబర్ 13, ఆందోల్ ప్రతినిధి: అందోలు, : ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించిన సాక్షిపై అక్కడి ప్రభుత్వం కక్షపూరిత వైఖరితో వ్యవహరించడం దారుణమని అందోలు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రాంబాబు అన్నారు. శనివారం ఆయన స్థానిక విలేకరులకు ఒక ప్రకటన విడుదల చేశారు. మీడియా పట్ల ప్రభుత్వాలకు గౌరవం ఉండాలి. మీడియాను, మీడియా ప్రతినిధులను ఇబ్బందులకు గురిచేసిన ప్రభుత్వాలు ఎక్కువ రోజులు మనుగడ సాగించలేవన్నారు. ఆంధ్రప్రదేశ్ లోని కూటమి ప్రభుత్వం 'సాక్షి' ఎడిటర్ ధనుంజయరెడ్డితో పాటు జర్నలిస్టులపై అక్రమంగా కేసులు పెట్టడాన్ని ఖండిస్తున్నామన్నారు. మీడియా సంస్థలపై కేసులు పెట్టడం గతంలో ఏ ప్రభుత్వాలు చేయలేదు. పోలీసులను అడ్డం పెట్టుకొని కూటమి సర్కార్ పెట్టిన కేసులను వెనక్కి తీసుకోవాలన్నారు. ఏమైనా లోపాలుంటే వివరణ ఇస్తే సరిపోతుంది, కానీ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ రాజకీయాలు చేయడం వలన ప్రజలకు ఏం సందేశం ఇస్తున్నారో ఆలోచించుకోవాలి. పత్రికా స్వేచ్ఛను కాలరాస్తూ వాక్ స్వాతంత్ర్యాన్ని హరిస్తున్న ఇలాంటి చర్యలను మానుకుంటే మంచిదన్నారు.పత్రికలో ఏదైనా వార్త వస్తే దానిపై అభ్యంతరాలుంటే వివరణ కోరడం వంటి ఆనవాయితీ కాగా ఏకంగా అక్రమ కేసులు మోపి 'సాక్షి' జర్నలిస్టులను కోర్టుకు ఈడ్వటాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగేలా, ప్రజాస్వామ్య విలువలకు విఘాతం కలిగించేలా ఏపీ ప్రభుత్వం వ్యవహరించడం సరికాదన్నారు.ఒక వార్త విషయంలో ఆంధ్రప్రదేశ్ పోలీసులు ఏకంగా ఎడిటర్ పై పోలీసు కేసు నమోదు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

## కూల్చివేతలకు నిరసనగా.

- ఈ నెల 15న బంద్ ఛలో కలెక్టరేట్ ను విజయవంతం చేయండి.
- మాజీ ఎమ్మెల్యే, కోరుకంటి చందర్ కౌశిక్ హరి.



సెప్టెంబర్ 13 రామగుండం న్యూస్ 9: రామగుండం లో రాక్షస పాలన నడుస్తోంది... రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ ప్రజాస్వామ్యం ఖూనీ చెస్తున్నారు...ప్రశ్నిస్తే కేసులు... అడిగితే కుల్చివేతలు చేస్తూ రామగుండం ప్రజలను భయ భ్రాంతులకు గురి చేస్తు రాక్షస అనందం పోందుతున్నరని, రామగుండం నియోజకవర్గంలో చట్టాలు ఎమ్మెల్యేకు చుట్టాలుగా మారాయని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ బి.ఆర్.ఎస్ నాయకులు కౌశిక హరితో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ.. 21 నెలలుగా అరాచక పాలన సాగుతుందని, కూల్చివేతల పేరుతో చిరు వ్యాపారులను రోడ్డున పడేస్తూ రాక్షస ఆనందం పొందుతున్నారన్నారు. రోడ్డు వెడల్పు పేరుతో జరుగుతున్న కూల్చివేతలు చిరు వ్యాపారుల జీవితాలను నాశనం చేశాయన్నారు. ప్రజలు ప్రశ్నిస్తే కేసులు పెట్టి బెదిరింపులకు పాల్పడుతున్నరని నేపాల్‌లో ప్రజలు అరాచక పాలనను భరించలేక ప్రధాని సీటు దింపేశారని, రామగుండంలో పునరావృతం కాకుండా జాగ్రత్తపడాలని సూచించారు. ఒకరు షాపులకు పర్మిషన్ ఇస్తే మరొకరు వచ్చి కూల్చేస్తున్న పరిస్థితి నెలకొన్నదని, దీంతో చిన్న వ్యాపారులు నష్టపోతున్నారని, వారికి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. మీరు గోదావరిఖనిని ఏం చేయదలుచుకున్నారు..? అసలు మీ ప్రణాళిక ఏమిటి..?ప్రజలకు బహిరంగంగా వివరించాలని అన్నారు.ప్రజలు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా పాలేరులతో మాట్లాడిస్తున్నారని ఆరోపించారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతం, ఎన్టీపీసీలో కుల్చివేసినా దుకాణదారులకు నష్టపరిహారం చెల్లించాలని వారికి ప్రత్యామ్నాయ మార్గాలు చూపాలని డిమాండ్ చేసారు. బి.ఆర్.ఎస్ పార్టీ చిరు వ్యాపారులు పట్ల పోరాడుతుందని 15 తేదీ న బంద్ తో పాటు చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ఈసమావేశం లోమాజీ కార్పోరేటర్లు కుమ్మరి శ్రీనివాస్,గాధంవిజయ, బాదె అంజలి, నాయకులు బోడ్డు రవీందర్, నారాయణదాసు మారుతి, బోడ్డుపల్లి శ్రీనివాస్ గుంపుల లక్ష్మి నూతి తిరుపతి మేతుకు దేవరాజ్ నీరటీ శ్రీనివాస్ తోకల రమేష్ సట్టు శ్రీనివాస్ ఆర్నపల్లి శ్రీనివాస్ సింహచలం రత్నకర్ జక్కుల తిరుపతి బుర్ర వెంకటేష్ ఇరుగురాళ్ల శ్రవన్ ఆవునూరి వెంకటేష్ కర్రీ ఓదేలు యాసర్ల తిమ్మెతి చింటూ కొడి రామకృష్ణ కనకలక్ష్మి బచ్చాల రాములు రామారాజు తదితరులు పాల్గొన్నారు.

ఆదివారం 14 సెప్టెంబర్ 2025

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telangana@gmail.com www.news9-india.com

www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ప్రజా సమస్యలపై పోరాడుతున్న మరబోయిన రవి యాదవ్.





శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 13 ( న్యూస్ 9): గోపీ నగర్ కాలనీలో 'మన బస్తి బాట' 3వ రోజు కార్యక్రమం విజయవంతం చేసిన రవి యాదవ్. ప్రజా నాడి తెలిసిన నాయకుడు ప్రజల అవసరాలు తీర్చే నాయకుడు మారబోయిన రవికుమార్ యాదవ్. మానవసేవే మాధవసేవ అనే అడుగుజాడల్లో నడుస్తున్న మా-రబోయిన రవి యాదవ్. శేరిలింగంపల్లి నియోజకవర్గం 106వ డివిజన్లో ప్రజల సమస్యాలను నేరుగా అవగాహన చేసుకున్న రవి యాదవ్. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని 106 వ డివిజన్ గోపీ నగర్ కాలనీలో ప్రజా సమస్యలపై "మన బస్తి బాట" 3వ రోజు కార్యక్రమం విజయవంతంగా జరిగింది. గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ యూత్ ఎక్స్-వైస్ ప్రెసిడెంట్ మారబోయిన రవి యాదవ్ ఉదయం 7 గంటలకే గోపీ నగర్ కాలనీ చేరుకుని, ప్రజల సమస్యాలను నేరుగా విన్నారు మారబోయిన రవి యాదవ్ మాట్లాడుతూ, ప్రజలు తెలిపిన ప్రధాన సమస్యలు: తాగునీటి సరఫరా లోపం, రోడ్లు మరియు సౌకర్యాల, డ్రైనేజీ సమస్యలు వీధి వారీగా, విద్యుత్ స్తంభాలపై దీపాల లోపం, మంజీరా నీటి లోపం అన్ని రుతువుల్లో, అశుభ్రత మరియు దోమల వ్యాధులు, ప్రాథమిక మౌలిక సదుపాయాల కొరత, ప్రజల అవసరాల పట్ల స్థానిక కార్పొరేటర్ మరియు ఎమ్మెల్యే నిర్లక్ష్యం చూపించడం చాలా బాధాకరం ఈ సమస్యలన్నింటినీ త్వరితగతిన పరిష్కరించడానికి అవసరమైన చర్యలు తీసుకుంటాను. ఏ సమస్యను అయినా నేను వెనుకాడను. ప్రజలకు అవసరమైన సదుపాయాలు అందించడం నా ప్రాథమిక విధి. "కేసీఆర్ ప్రభుత్వం ఈ ప్రస్తుత ప్రభుత్వం కంటే మెరుగ్గా ఉండేది", అని అన్నారు. స్థానికులు మాట్లాడుతూ. మారబోయిన రవి యాదవ్ పట్టుదలకు స్థానికులు సంతోషం వ్యక్తం చేసారు, కాలనీలు అభివృద్ధి చెందాలన్న రాష్ట్రాలు బాగుపడాలన్న మన దేశానికి మెరుగైన సేవ చేయాలన్న ఇలాంటి యంగ్ లీడర్స్ రావాలి అని అలాగే గోపీ నగర్ కాలనీ అభివృద్ధికి వారి ప్రయత్నాలు ఖచ్చితంగా ఫలితాన్ని ఇస్తాయని నమ్మకం ఉంది అని స్థానికులు సంతోషంతో వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మల్లేష్ ముదిరాజ్, గడ్డం శ్రీనివాస్, చారీ, వెంకట్ రెడ్డి, సాయి నందన్ ముదిరాజ్, ప్రభాకర్ గౌడ్, గంగాధర్ గౌడ్, కొండకల శ్రీనివాస్ గౌడ్, నవీన్ గౌడ్, మున్నా, సతీష్ గౌడ్, జంగయ్య,స్వామీనాథ్, సోమనాథ,పవన్, శివాజీ, స్వామి, కృష్ణ,శంకర్, బాలరాజు, నర్సింహా, శ్రీకాంత్ యాదవ్, శ్రీశైలం యాదవ్, సురేష్ యాదవ్, దివ్య, నిరూప, లక్ష్మి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామి ఆలయం లో గోకుల అష్టమి వేడుకలు.



మహాదేవపూర్ ఆగస్టు 13, (న్యూస్ 9): మహాదేవపూర్ మండల కేంద్రంలోని మంథరగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో సోమవారం గోకుల అష్టమి (శ్రీకృష్ణ) జన్మాష్టమి వేడుకలను నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు నవీన్ తెలిపారు. ఆలయంలో సాయంకాలం నాలుగు గంటలకు శ్రీకృష్ణ జననము ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు.తెల్లవారి మంగళవారం రాథోత్సవం బ్రాహ్మణపల్లి పురవీధుల గుండా మహాదేవపూర్ మండల కేంద్రంలో జరుగుతుందని ఉట్టి కొట్టె కార్యక్రమం ఉంటుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని అర్చకులు నవీన్ కోరారు.

# జహీరాబాద్ నిమ్జ్ డిప్యూటీ కలెక్టర్ గా విశాలాక్షి.



న్యూస్ 9 సెప్టెంబర్ 13, ఆందోల్ ప్రతినిధి: నూతన నిమ్జ్ డిప్యూటీ కలెక్టర్ గా విశాలాక్షి యమితులయ్యారు. హైదరాబాద్ మహిళ సంక్షేమ శాఖ జైంట్ డైరెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న"విశాలాక్షి" బదిలీపై జహీరాబాద్ నిమ్జ్ డిప్యూటీ కలెక్టర్ గా విధుల్లో చేరారు..!

# కస్తూర్బా పాఠశాలకు వరంగల్ రోటరీ క్లబ్ ఆధ్వర్యం లో కుట్టు మిషన్ల బహుకరణ.



పర్వతగిరి సెప్టెంబర్ 13 (న్యూస్ - 9): పర్వతగిరి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయానికి రెండు కుట్టు మిషన్ల ను రోటరీ క్లబ్ వరంగల్ వారు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ నాజియా సల్మా అధ్యక్షతనా ప్రారంభోత్సవ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ కె. శివప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థినిలు చదువుతోపాటు ఇతర నైపుణ్యాలను కూడా నేర్చుకోవాలని అన్నారు. రోటరీ క్లబ్ సెక్రటరీ జి ఎల్లరాజు పాస్ట్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ లు మాట్లాడుతూ విద్యార్థినిలు అన్ని రంగాల్లో ముందు ఉండాలని అన్నారు. ఎప్పటికప్పుడు తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటూ జీవితంలో ముందుకు వెళ్లాలని అన్నారు. ఈ సందర్భంగా కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ నాజియా సల్మా రోటరీ క్లబ్ వరంగల్ వారికి పాఠశాల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్సీ సీ సీ ఒ గారె జయరాజ్, కేజీబీవీ సీ ఆర్ టి లు సరోజ, సునీత, శోభారాణి, శిరీష, విజయభారతి, స్వప్న, దివ్య, పాఠశాల విద్యార్థినులు పాల్గొన్నారు.

# చింత నెక్కొండ వాసి కామ్రేడ్ గట్టిగ నర్సయ్య 33వ వర్ధంతి విగ్రహం నికి నివాళులు అర్పించిన.

- హితకారీనివ్యవస్థాపక అధ్యక్షులు గటిక మల్లయ్య .
- కమ్యూనిస్టు పార్టీ వరంగల్ జిల్లా నాయకులు కందిక చిన్న కేశవులు.



పర్వతగిరి, సెప్టెంబర్ 13, (న్యూస్ - 9): చింత నెక్కొండ గ్రామంలో తెలంగాణ రైతాంగ సాయుధపోరాటయోధుడు భారత కమ్యూనిస్టు పార్టీ రైతు సంఘం నాయకులు చింత నెక్కొండ వాసి కామ్రేడ్ గట్టిగ నర్సయ్య 33వ వర్ధంతి . నెక్కొండ గ్రామీణ హితకారీని సేవా సంఘం బ్రాంచ్ చింత నెక్కొండ ఆధ్వర్యంలో వర్ధంతి సభ జరిగినది వ్యవస్థాపక అధ్యక్షులు గటిక మల్లయ్య గారు కమ్యూనిస్టు పార్టీ వరంగల్ జిల్లా నాయకులు కందిక చిన్న కేశవులు సభలో పాల్గొని గటిక నరసయ్య విగ్రహానికి దెబ్బట నరసింహులు గటిక స్వామి ఆవుల నరసింహులు నల్లపు వినయ్ ఆకుతోట చంద్రమౌళి బాష్మియా తదితరులతో కలిసి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు . హితకాలిని సేవ సంఘం అధ్యక్షులు ఘటికే మల్లయ్య సభలో మాట్లాడుతూ చింత నెక్కొండలో దొరల పెత్తందార్ల ఆగడాలను దౌర్జన్యాలను దోపిడి విధానాన్ని అనుచుటకు నర్సయ్య గారు ఎనలేని పోరాటం చేశారని, దొరల కబ్జాల నుండి 300 ఎకరాల పంచ రాయి , పోరంబోకు భూములను విడదీయించి అధికారులతో పేద రైతులకు పంపకం చేయించారని నర్సయ్య గారి పోరాట పట్టిన అలవర్చుకుని సమ సమాజ స్థాపనకు ప్రజలు సమయుక్తం కావాలని విజ్ఞప్తి చేశారు. కమ్యూనిస్టు నాయకులు చిన్న కేశవులు ప్రజలు కమ్యూనిస్టు ఉద్యమంలో పాల్గొని సేవలందించారని తెలిపారు. సభలో పాల్గొన్న ప్రజలు పెద్ద ఎత్తున ఊరేగింపులో పాల్గొని కామ్రేడ్ నర్సయ్య ను స్మరించుకున్నారు.

# వెల్లంపల్లి లో జై భీమ్ యూత్ సొసైటీ అధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్...



పరకాల సెప్టెంబర్ 13 (న్యూస్-9): పరకాల మండలంవెల్లంపల్లి గ్రామంలో జై భీమ్ యూత్ సొసైటీ అధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగింది. క్యాంప్ లో భాగంగా యూత్ సొసైటీ అధ్యక్షులు బొట్ల అరుణ్ కుమార్ మాట్లాడుతూ గ్రామంలో ప్రజలు తీవ్ర అనారోగ్యల భారిన పడి విష జ్వరాలు అధికం అవుతున్నందున ప్రవైట్ ఆసుపత్రి కి వెళ్లి వైద్యం చేయించుకోలేని వారి మేలు కోరి ప్రముఖ వైద్యులు, గోల్డ్ మెడలిస్ట్ డాక్టర్. విశ్వంత్ రెడ్డి ఎండి జనరల్ %&% దయాబెటిక్ ఫిజీషియన్ చే కార్పోరేట్ స్థాయి వైద్యాన్ని ఉంచితగా అందించడం జరిగింది అని అన్నారు. క్యాంపులో ఉచిత కన్సల్టేషన్, రక్త పరీక్షలు మరియు ఉచిత మందుల పంపిణీ చేయడం జరిగింది అని తెలిపారు. అలాగే డెంటల్ సంబంధిత వ్యాధులకు డాక్టర్. బాపురావు బీడీఎస్ఎండిఎస్ చే వైద్యం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జై భీమ్ యూత్ ఇంచార్జీలు కాకి శరత్ చంద్ర, మచ్చ చందర్, పెండేల అజయ్, సలహాదారు కాకి సతీష్, కార్యదర్శి బరిగెల విజేందర్, ఉపాధ్యక్షులు బరిగెల శ్రీను, కార్యవర్గ సభ్యులు మచ్చ టెనం, భవేష్, సుమంత్, దుర్గప్రసాద్, పవన్, స్టీఫెన్, రజినీకాంత్, బొట్ల రమ్య మరియు గ్రామ మాజీ సర్పంచ్ గంట సమ్మిరెడ్డి, ఉప సర్పంచ్ లతవిక్రమ్, గ్రామ పెద్దలు కేతపాక రవి, ఆశ వర్కర్లు, హాస్పిటల్ సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్పిరిట్ మూవీ నిర్మాత నరసమ్మ వెంకటేశ్వర్లు సన్మానించిన శ్రీశైలం యాదవ్.



శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 13 ( న్యూస్ 9): మరొకసారి తన మానవత్వని చాటుకున్నా ఇండియన్ యూత్ కాంగ్రెస్ జూబ్లీహిల్స్ నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్ మారమోని శ్రీశైలం యాదవ్ ట్రూ హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గా పరిచయమై ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ఎందరినో చేరదీస్తూ ఎందరికో ధైర్యమే ఇవ్వడం కాకుండా ఒక పేద రైతు కుటుంబ నికి చెందిన స్పిరిట్ మూవీ నిర్మాత ఐన నరసమ్మ వెంకటేశ్వర్లు తన ఇంటికి పిలిపించుకొని వారు చేసిన సినిమా గురించి ఆ సినిమా కోసం వాళ్ళు పడిన కష్టాలు నష్టాలు తెలుసుకొని వారి కుటుంబానికి అండగా ఉ ఒటామని మీడియాతో మాట్లాడుతూ ఒక చదువు లేని మహిళా తన చిన్న వసులోనే ఒక ఒక కలకని ఆ కల కోసం తన జీవితనే పణంగా పేటి ఆమె కష్టపడి రూపాయి రూపాయి కూడా పెట్టుకొని అవి చాలక వారి జీవన ఆధారం ఐన మేకలు గేదెలను కుడా ఆమేసి సినిమా తీసి ఆమె కళని నిరవేర్చుకోని పని మనది ఫలితం ఆ దేవిని దయ అంటుగా ఆత్మ విశ్వాసం కొలిపోకుండా తన సొంత ఊరులోనే ఒక హొటల్ పెట్టుకోని మల్లీ జీవనం సాగిస్తూ మొత్తం కోటిరూపాయలు పెట్టి జోగిని జీవితాలు ఆధారంగా 8త్ వండర్ అనే బ్యానర్ మీద ఒక చిత్రాన్ని రూపొందించి నెక్స్ట్ మంత్ మూవీని రిలీజ్ చేయాలని చూస్తున్నందుకు నాకు చాలా సంతోషంగా ఉంది అని శ్రీశైలం యాదవ్ అంటూ ఇంకా సినీ వర్గాల నుంచి వీళ్లకు ఇంకా మరింత సపోర్ట్ రావాలని కోరుకుంటున్నాను అని అన్నారు.

# మాజీ జెడ్పిటిసి కి నివాళులు అర్పించిన డాక్టర్ కాళీ ప్రసాద్ రావు ....

- బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత....



పరకాల సెప్టెంబర్ 13 ( న్యూస్-9): పరకాల మండలం వెంకటాపుర్ గ్రామ వాస్తవ్యులు పరకాల మండల మాజీ జెడ్పిటిసి సిలువేరు మొగిలి అనారోగ్యంతో మృతి చెందగా శనివారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు పరకాల కంటెస్టెంట్ ఎమ్మెల్యే డాక్టర్ కాళీ ప్రసాద్ రావు వెంకటాపురం గ్రామంలోని స్వగృహం నందు మాజీ జడ్పిటిసి చిత్రపటానికి పూలమాలవేసి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు అనంతరం ఆర్థిక సహాయం కుటుంబ సభ్యులకు అందజేశారు అదేవిధంగా మండలంలోని హైబోత్ పల్లి గ్రామానికి చెందిన నిగ్గుల భద్రయ్య కుమార్తె నిగ్గుల రూప ఇటీవల మరణించాగా నేడు వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను బిజెపి రాష్ట్ర నాయకులు పరకాల కంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ కాళీ ప్రసాద్ రావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పరకాల మండల అధ్యక్షులు కాసగాని రాజ్ కుమార్ గౌడ్ జిల్లా నాయకులు కొమ్మిడి మహేందర్ రెడ్డి,. దయ్యాల దేవరాజ్. బాబు యాదవ్. ముస్కె సంతోష్, మండల నాయకులు. నర్సయ్య. సంతోష్ రావు మహేష్ కాసగాని, లింగయ్య బూత్ అధ్యక్షులు ముస్కె భగత్. సురేష్, మహేందర్ రెడ్డి, బిక్షపతినాయకులు లింగ రావు. రఘుపతిరావు, సారయ్య, ఎల్లాస్వామి, బాబు, శ్రీనివాస్ రావు. రాజు, తిరుపతి మరియు కార్యకర్తలు పాల్గొన్నారు....

# కేంద్ర ప్రభుత్వం పైసలు రాష్ట్ర ప్రభుత్వం పేరు.

మహా ముత్తారం సెప్టెంబర్ 13 (మెట్రో డిజిటల్ న్యూస్): బిజెపి మండల అధ్యక్షులు మేడిపల్లి పూర్ణ చందర్ శనివారం కేజీబీవీ భవనం సందర్శించి మాట్లాడుతూ......కేంద్ర ప్రభుత్వం కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల కేజీబీవీ బాలికల విద్యను ప్రోత్సహించడానికి సర్వ శిక్షా అభియాన్ అమలు చేసిన ఒక ప్రత్యేక కార్యక్రమం. దానికి సంబంధించిన మహాముతారం మండల కేంద్రంలో కేజీబీవీ స్కూల్ కొత్త భవనం నిర్మాణంలో బాగంగా 60% కేంద్రం నిధులు రాష్ట్ర ప్రభుత్వాన్ని 40% అనే ప్రోటోకాల్ కూడా అధికారులకు తెలియదా కేంద్ర ప్రభుత్వాన్ని నరేంద్ర మోడీ పేరు లేకపోవడమేంటని మోడల్ స్కూల్ బాలికల వసతి భవనం మరియు బిసి హాస్టల్ నిర్మాణం మరియు ప్రభుత్వం జూనియర్ కాలేజీ నిర్మాణాల గురించి మంత్రి గారి నోటా మాట ఎందుకు రాలేదని సరైన ప్రోటోకాల్ లేకుంటా మండలం ఎమ్మార్వో %ఁ%మేజిస్ట్రేట్ కు కుర్చీ వెయ్యకుండా నిలబెట్టారు.. దీనికి సంబంధించిన ప్రభుత్వ భవనానికి కాంగ్రెస్ నాయకుల ఫ్లెక్సీలు కట్టడం అధికారం దుర్వినియోగం కాదా అని అన్నారు కార్యక్రమం మహాముత్తారం మండల ప్రజల దౌర్భాగ్యం. మా బీజేపీ నాయకులు విద్య వ్యవస్థ పై చేసిన ధర్నాలా వల్లనే మంత్రి పూర్తి స్థాయిలో నిర్మాణం కానీ భవనం ప్రారంభించడం హాస్యస్పదం అని అన్నారు. ఈ కార్యక్రమం లో



మండల ప్రధాన కార్యదర్శులు డాక్టర్ రఫీ, జాడి రమేష్, మండల ఉపాధ్యక్షులు లింగమల్ల సడువులి రావు, కాల్వ పల్లి వెంకటేష్, యూత్ అధ్యక్షులు నవీన్ నాయక్, నాయకులు నరేష్, రాజు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఉన్నత భవిష్యత్తు కోసం దిక్సూచి..!

- ఉన్నతమైన కేరిర్ కి ఒక మార్గదర్శి.
- ప్రాథమిక స్థాయి నుండి ఇంటర్ వరకు ప్రతీ పాఠశాల్లో ప్రతీ రోజూ 30 నిముషాలు దిక్సూచి పిరియడ్.
- జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్.

జనగామ/ సెప్టెంబర్ 13/ న్యూస్ -9 ప్రతినిధి: విద్య అంటే కేవలం పాఠ్యాంశాల బోధన ఒక్కటే కాదని.. మారుతున్న కాలానికి అనుగుణంగా భవిష్యత్తులో విద్యార్థుల కెరీర్ కి అవసరమయ్యే వివిధ అంశాల్లో పాఠశాల స్థాయి నుండే అవగాహన కల్పిస్తేనే అది సమగ్రమైన విద్య అవుతుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. శనివారం పెంబర్తి పాఠశాలలో దిక్సూచి అనే కార్యాచరణ ను రూపొందించి... విద్యార్థులకు అవసరమయ్యే వివిధ ప్రాధాన్యాత అంశాల్లో ఉపాధ్యాయులు శిక్షణ ఇస్తున్నరన్నారు. ప్రాథమిక స్థాయి నుండి ఇంటర్ వరకు విద్యార్థులకు, ప్రతీ రోజు ఒక్కో టాపిక్ పైన అర్ద గంట సేపు ఈ దిక్సూచి పిరియడ్ లో ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగహన కల్పిస్తున్నరన్నారు. దిక్సూచి లో పొందుపరిచిన అంశాల వివరాలు కలెక్టర్ మాటల్లోనే... విద్యార్థులకు భవిష్యత్తు లో ఉపయోగపడే నైపుణ్యాలను చిన్నప్పటి నుంచే పరిచయం చేస్తేనే అది నిజమైన విద్య అవుతుందని అందుకే "దిక్సూచి" కార్యక్రమాన్ని రూపొందించి... దీని ద్వారా విద్యార్థుల కేరిర్ కి అవసరమైన అనేక రంగాలపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. విద్యా మరియు జ్ఞాన నైపుణ్యాలు లో భాగంగా.. చదవడం, రాయడం, కమ్యూనికేషన్, అంకెల అవగాహన, తార్కిక ఆలోచన, మాట్లాడే ఇంగ్లీష్, సాధారణ జ్ఞానం, శాస్త్రీయ ఆలోచన, ప్రయోగాలు, సృజనాత్మక ఆవిష్కరణలు. వ్యక్తిగత అభివృద్ధి నైపుణ్యాలు (పిడిఎస్) స్వీయ అవగాహన, క్రమశిక్షణ, బాధ్యత, భావోద్వేగ నియంత్రణ, సమయపాలన, లక్ష్య నిర్ధారణ, ప్రేరణ, సరైన నిర్ణయాలు తీసుకోవడం. పౌర & నైతిక నైపుణ్యాలు (సిఈఎస్) నిజాయితీ, నైతిక విలువలు, వైవిధ్యం గౌరవించడం, పర్యావరణ పరిరక్షణ, సమాజ సేవ, మానవహక్కుల అవగాహన, డిజిటల్ భద్రత. సామాజిక నైపుణ్యాలు (ఎస్ఐఎస్) సరైన కమ్యూనికేషన్, శ్రద్ధగా వినడం, జట్టు కృషి, నాయకత్వం, ప్రజా ప్రసంగం, సహకారం. కెరీర్ & వృత్తి నైపుణ్యాలు (సిపిఎస్) సమస్యల పరిష్కారం, ప్రాజెక్ట్ నిర్వహణ, వ్యాపార చైతన్యం, డబ్బు వినియోగం, పొదుపు. శారీరక ఆరోగ్య నైపుణ్యాలు (పిడబ్ల్యూఎస్) వ్యాయామం, క్రీడలు, ఆరోగ్య సంరక్షణ, సరైన ఆహారం, పరిశుభ్రత, యోగా, ధ్యానం, ప్రథమ చికిత్స. సృజనాత్మకత & ఆవిష్కరణలు (సిఐఎస్) కళలు, సంగీతం, నాటకం, కథ చెప్పడం, సృజనాత్మక రచన, కొత్త ఆలోచనలు, మీడియా &



కంటెంట్ సృష్టి. సాంకేతిక & ఆధునిక నైపుణ్యాలు (టిటిఎస్) కంప్యూటర్, కోడింగ్, డేటా విశ్లేషణ, కృత్రిమ మేధస్సు, రోబోటిక్స్, సైబర్ భద్రత, డిజిటల్ అక్షరాస్యత మొదలగు అంశాల పైన ఉపాధ్యాయులు విద్యార్థులకు మెలుకువలు నేర్పిస్తున్నారన్నారు. దిక్సూచి కోసం ప్రత్యేకంగా ఆన్లైన్ వేదిక ను కూడా రూపొందించామని దాన్ని ఉపయోగించుకొని విద్యార్థులు 8 అంశాల పైన వివరణాత్మక పరిజ్ఞానాన్ని (వీడియో, ఆడియో, పిడిఎఫ్) పెంపొందించుకోవచ్చన్నారు. విద్యార్థుల ఉన్నత భవిష్యత్తు కోసం దిక్సూచి లాంటి ఒక మార్గదర్శకాన్ని రూపొందించి.. ప్రతిరోజు దానికోసం ప్రత్యేకంగా ఒక పిరియడ్ని కేటాయించి విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను మెరుగుపడేలా కృషి చేస్తున్న జిల్లా కలెక్టర్ కు ఉపాధ్యాయులు,విద్యార్థులు వారి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించాలి..

- బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గురిజాల శ్రీరామ్ రెడ్డి.

పరకాల సెప్టెంబర్ 13 ( న్యూస్-9): ఈనెల 17న పరకాల లో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గారి 75వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించాలి. అని బిజెపి హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు గురిజాల శ్రీరామ్ రెడ్డి అన్నారు. శనివారం భారతీయ జనతా పార్టీ పరకాల పట్టణ శాఖ అధ్యక్షులుగాజుల నిరంజన్ ఆధ్వర్యంలోబిజెపి పరకాల పట్టణ శాఖ కార్యాలయంలోసేవ పక్వాడ పరకాల కన్వీనర్ కుక్కల విజయ్ కుమార్ అధ్యక్షతన"సేవా పాక్వాడ" మండల స్థాయి కార్యాశాల నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు గురిజాల శ్రీరామ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగాగురుజాల శ్రీరామ్ రెడ్డి మాట్లాడుతు ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారి 75వ జన్మదినం సందర్భంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు 'సేవాపక్షం'లో భాగంగా బిజెపి నాయకులు, కార్యకర్తలు సేవా కార్యక్రమంలో నిమగ్నం కావాలని తద్వార ప్రజల వద్దకు చేరుకోవాలని బిజెపి ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేసి రానున్న ఎన్నికలకు సమాయత్తం కావాలని కార్యకర్తలకు దశనిర్దేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులుదేవునూరు మేఘనాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. పి. జయంత్ లాల్, సేవ పక్వాడ పరకాల



కోకన్వీనర్ ఆకుల రాజేందర్, పట్టణ ప్రధాన కార్యదర్శి పాలకుర్తి తిరుపతి, నాయకులు కొలనుపాక భద్రయ్య, బెజ్జంకి పూర్ణచారి, మార్త రాజభద్రయ్య, మార్త బిక్షపతి, దార్న నారాయణ దాసు, వెనిశెట్టి శారద, ఆకుల రాంబాబు, ముత్యాల దేవేందర్, మరాఠీ నర్సింగరావు, దామా సతీష్, వెనిశెట్టి రాజేష్, సారంగ నరేష్, తడక విక్రం, పైండ్ల రంజిత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల చదువుల పై తల్లి తండ్రులు శ్రద్ధ వహించాలి.

పర్వతగిరి, సెప్టెంబర్ 13 (న్యూస్ - 9 ): విద్యార్థుల చదువులపై తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని పర్వతగిరి ఎస్సీ బాయ్స్ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవికుమార్ అన్నారు. ఆదివారం హాస్టల్ విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు విద్యార్థుల ప్రగతిని ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని క్రమం తప్పకుండా తల్లి తండ్రుల సమావేశానికి హాజరు కావాలని అన్నారు. హాస్టల్ ట్యూటర్ జయరాజ్ మాట్లాడుతూ విద్యార్థులు తమ తల్లిదండ్రులు గర్వపడేలా ఉన్నత స్థాయిలో స్థిరపడాలని, ఉన్నత లక్ష్యాలను కలిగి ఉండాలని అన్నారు. మరొక ట్యూటర్ సురేష్ మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరుకావాలని అన్నారు. ఈ సందర్భంగా హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవికుమార్ విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలనుతల్లిదండ్రులకు వివరించారు అనంతరం విద్యార్థుల యొక్క తల్లిదండ్రులుమాట్లాడుతూ విద్యార్థులకు హాస్టల్ నుండి కల్పిస్తున్న వసతి, సౌకర్యాల పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు ఎస్సీ హాస్టల్ విద్యార్థులు పాల్గొన్నారు.



# స్వామి వారిని దర్శించుకున్న అడిషనల్ కలెక్టర్.



మహాదేవపూర్ సెప్టెంబర్ 13,(న్యూస్ 9): మహాదేవపూర్ మండలంలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామిని జయశంకర్ భూపాలపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ అశోక్ కుమార్ దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు అధికారులు వారిని ఆలయంలోకి మర్యాదపూర్వక స్వాగతం పలికి ఆహ్వానించారు. ఆలయంలో శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామికి అభిషేకం శుబానంద దేవి ఆలయంలో పూజలు అర్చనలు చేశారు. అనంతరం ఆలయ కార్యనిర్వాహక అధికారి మహేష్ స్వామి వారి శేష వస్త్రాలతో సన్మానించారు. ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు మహాఆశీర్వాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు ఆయన కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# వడ్లకొండ గ్రామంలోనూతన గ్రామ పరిపాలన అధికారి వెంకటయ్య కు గ్రామస్తుల సన్మానం.





పర్వతగిరి, సెప్టెంబర్ 13,(న్యూస్ - 9): వరంగల్ జిల్లా, పర్వతగిరి మండలం, వడ్లకొండ గ్రామంలొ నూతనంగా జిపిఓ గా లాక వెంకటయ్య విధులు నిర్వహించడానికి గ్రామపంచాయతీ విచ్చేసిన సందర్భంగా గ్రామ ప్రజలు ఘనంగా శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆమడగాని రాజు యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అత్తి కుమారస్వామి, గ్రామ పార్టీ అధ్యక్షులు బాల్లే రాజు, మాజీ ఎంపీపీ వల్లందాస్ రంగయ్య, బిజెపి మండల పార్టీ ఉపాధ్యక్షులు పాయిలి యాకయ్య, ఆర్ఎస్పి వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్, తక్కలపల్లి సంపత్ రావు, జుట్టు కొండ పెద్ద నరసయ్య,వలం దాసు చిన్న రంగయ్య, పట్టాపురం రాజు, కోదాటిగోపాలరావు. కోదాటి రాజు చింతకాయల జంపయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం గొర్రెల మేకలకు నట్టల మందులు పంపిణీ చేయాలి..

- గొర్రెల మేకల పెంపకం దారుల జిల్లా కార్యదర్శి కాడబోయిన లింగయ్య...



పరకాల సెప్టెంబర్ 13 (న్యూస్-9): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గొర్రెలు మేకలకు ఉచితంగా నట్టల మందులు పంపిణీ చేయాలని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం హనుమకొండ జిల్లా కార్యదర్శి కాడబోయిన లింగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నడి కూడ మండలంలోని ధర్మారం, నడికూడ గ్రామాలలో గొర్రెలు మేకల పెంపకం దార్ల సంఘం ఆధ్వర్యంలో గొర్ల కాపరులు ఎదుర్కొంటున్న సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా గొర్రెలు, మేకల పెంపకం దారులు అనేక సమస్యలు సర్వే బృందం దృష్టికి తీసుకువచ్చారు.గత రెండు సంవత్సరాల నుండి గొర్రెలు మేకలకు వస్తున్న రోగాలకు ప్రభుత్వం నుండి ఎలాంటి మందులు పంపిణీ చేయడం లేదని, గొర్రెలు మేకల మేత కోసం అనేక దూరం గొర్లను తోలుకొని పోవాల్సి వస్తుందని. ఈ మధ్యన పంపిణీ చేసిన బ్లూటూత్ అన్ని గోర్లకు పంపిణీ చేయలేదని వివరించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి కాడబోయిన లింగయ్య మాట్లాడుతూ గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం పోరాట ఫలితంగా గోర్లు, మేకలకు వస్తున్న వివిధ రోగాలకు గత ప్రభుత్వాలు మందులు ఉచితంగా పంపిణీ చేశాయని గత రెండు సంవత్సరాల నుండి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గొర్ల మేకలకు ఎలాంటి మందులు పంపిణీ చేయడం లేదని అన్నారు. ఎన్నికల ముందు మేము అధికారంలోకి వస్తే మూడు నెలలలో 2 లక్షల రూపాయలు గొర్ల కాపలా అకౌంట్లో గొర్ల పంపిణీ నగదు బదిలీ అమలు చేస్తామని కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ప్రకటించింది. అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న నేటికీ గొర్ల పంపిణీ అమలు చేయడం లేదని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అలాగే గొర్రెలు మేకలు వివిధ ప్రమాదాలలో వేలాది గొర్లు చనిపోయి కాపర్లు తీవ్రంగా నష్టపోతున్నారని గొర్లు మేకలకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని ప్రమాదవశాత్తు మరణించిన గొర్ల కాపరులకు 10 లక్షల ఎక్స్ గ్రేషియ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. లేకుంటే గొర్ల మేకల కాపర్లను సమీకరించి ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు.

# నూతన కొత్తపల్లి గోరి మండలంలో బతుకమ్మ విగ్రహం ఏర్పాటు చేయాలి..

– మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి పసుల రాకేష్.

రేగొండ సెప్టెంబర్ 13 ( న్యూస్-9): జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో నూతనంగా ఏర్పడిన కొత్తపల్లి గోరి మండల కేంద్రంలో బతుకమ్మ విగ్రహం ఏర్పాటు కోసం గ్రామంలో రసన్ కుంట రోడ్డుమీద బతుకమ్మ ఆడుకుంటారు. ఈ నెల 29వ తేదీ రోజున పెద్ద బతుకమ్మ ఉన్నందున, ప్రజల సౌకర్యార్థం మండల కేంద్రంలో బతుకమ్మ విగ్రహ ఏర్పాటుకు స్థలం సేకరించి విగ్రహా ఏర్పాటుకు కృషి చేయాలని స్థానిక ఎమ్మార్వో లక్ష్మి రాజయ్య ను కోరారు. గతంలో కూడా ప్రభుత్వాలను గోరకొత్తపల్లి మండల కేంద్రంలో ప్రజలు రోడ్డు మీద బతుకమ్మ ఆడుకునే పరిస్థితి వచ్చిందని, రోడ్డుపై నిత్యం వాహనాల రద్దీ ఎక్కువగా ఉండే ప్రదేశం కావున మహిళలకు ఇబ్బందికరంగా ఉంటుందని తక్షణమే ఉన్నత అధికారులు చొరవచూపి ఈ సమస్యను పరిష్కరించాలని గోల్కొత్తపల్లి గ్రామ ప్రజలు కోరుతున్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఎమ్మార్వో ఆఫీస్ ముట్టడి ని జయప్రదం చేయండి.



కమలాపూర్ సెప్టెంబర్ 13 (న్యూస్ 9): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో వికలాంగులకు ఇచ్చిన హామీని నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 15 వ తేదీన పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్వో కార్యాలయం ముందు మహా ధర్నా నిర్వహిస్తున్నట్లు ఎం ఎస్ పి హనుమకొండ జిల్లా కార్యదర్శి శనిగరపు రవీందర్ మాదిగ తెలిపారు. శనివారం కమలాపూర్ మండలంలోని దేశరాజుపల్లి గ్రామంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల ఉపాధ్యక్షులు ఇసంపల్లి శంకర్ మాదిగ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు ఇచ్చిన హామీలపై పోరాటానికి సిద్ధమయ్యారని ఆయన అడుగులో అడుగు అయి ప్రభుత్వం ఇచ్చిన హామీ నెరవేర్చే వరకు ఉద్యమిద్దామని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వికలాంగులకు ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వికలాంగులకు పెన్షన్ 6000 వేలకు పెంచి ఇస్తున్నారని కానీ తెలంగాణ లో మాత్రం సీఎం రేవంత్ రెడ్డి వికలాంగులను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. 2023 ఎన్నికల సమయంలో వికలాంగులకు 6000 పెన్షన్, చేయూత పెన్షన్ దారులకు 4000 వేలకు పంచి ఇస్తామని బహిరంగంగానే హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఓటు పొందడం కోసం ఈ నెల ఓటు వేయండి వచ్చే నెల పెరిగే పెన్షన్ తీసుకొండని ప్రగల్బాలు పలికిన సీఎం రేవంత్ రెడ్డి పదవి చేపట్టి 20 నెలలు దాటిన ఒక్క రూపాయి కూడా పెంచలేదని ఇచ్చే పెన్షన్ కూడా సమయానికి ఇవ్వడం లేదని ధ్వజమెత్తారు. వికలాంగుల పక్షాన నిలబడాల్సిన ప్రతిపక్ష నాయకులు కూడా హామీలపై ప్రభుత్వం ను నిలదీయడం లేదని అన్నారు. ప్రభుత్వానికి ప్రతిపక్షమే లేదని మందకృష్ణ మాదిగ నే ప్రతిపక్షమని పేర్కొన్నారు. 50 లక్షల మంది పెన్షన్ దారుల పక్షాన మందకృష్ణ మాదిగ పోరాటానికి శ్రీకారం చుట్టారని అందులో కమలాపూర్ మండలంలోని పెన్షన్ దారులు నడుం కట్టలన్నారు. ఈ నెల 15 తేదిన తలపెట్టిన ఎమ్మార్వో కార్యాలయం ముందు మహా ధర్నా ను అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెన్షన్ దారులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక.



జైనూర్ న్యూస్ 9 సెప్టెంబర్ 13: జైనూర్ భూసిమెట్ట గురుకుల బాలికల పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక నట్లు ప్రిన్సిపాల్ తక్షశిల పిడి సునీత ఒక ప్రకటనలో తెలిపారు ఎస్టీ మెట్రిక్ బాలుర వసతి గృహం ఆవరణలో ఘాటింక్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జూనియర్ బాలబాలికలు జిల్లా పోటీలు నిర్వహించారు ఈ పోటీలు జైనూర్ మండల కేంద్రము భూసిమెట్ట గురుకుల పాఠశాలలో చెందిన విద్యార్థులు విజయం సాధించారు ఈ నెల 23 24 25 మూడు రోజుల పాటు మహబూబాబాద్ జరిగే తెలంగాణ రాష్ట్ర స్థాయి జూనియర్ బాలబాలికలు షూటింగ్ ఛాంపియన్షిప్ పోటీల్లో జైనూర్ విద్యార్థులు పాల్గొననున్నాట్టు ప్రిన్సిపాల్ తక్షశిల పిడి సునీత ఆయన వెల్లడించారు విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

# బాధిత కుటుంబాలకు ఆర్థిక సహా-యం అందించిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి.



న్యూస్9 రాయపర్తి సెప్టెంబర్ 13: మండలంలోని కొండూరు గ్రామానికి చెందిన అడ్లూరి చంద్రకళ మారబోయిన కుమారస్వామి డోలి మాధవి ఇటీవల అనారోగ్యంతో చికిత్స తీసుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా శనివారం ఎస్సార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వారిని పరామర్శించి 50 కేజీల బియ్యం ఆయిల్ క్యాన్ 2000 రూపాయలు అందించారు అనంతరం కొండాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు నాయిని సోములు ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి 50 కేజీల బియ్యం అందించారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు కొండూరు మాజీ సర్పంచ్ కర్ర రవీందర్ రెడ్డి మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, యస్, ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధి గజావెల్లి ప్రసాద్ మండల పార్టీ నాయకులు సంకినేని ఎల్లస్వామి, తేరాల యాకయ్య, ఎద్దు రమేష్, కన్నెబోయిన ఉప్పలయ్య, కన్నెబోయిన సంపత్, రాధారాపు రాజు, అవిరేండ్ల యాకయ్య అవిరేండ్ల, అశోక్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జీవో నెంబర్ 106 ను సవరించాలి.

- కూడా పరిధిలోని రైతులకు సాదాబైనామా వర్తింపచేయాలి.
- రిజిస్ట్రేషన్ ఫీజు లేకుండా ఉచితంగా క్రమబద్ధీకరించాలి.
- గతంలో దరఖాస్తు చేసుకోని రైతులకు అవకాశం కల్పించాలి.
- అసైన్డ్ భూములకు పట్టాలు జారీ చేయాలి.
- ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ మాదాసి సురేష్ డిమాండ్.
- రైతు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరిక.



కమలాపూర్ సెప్టెంబర్ 13 ( న్యూస్ 9): సాదా బైనామాలను క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం తీసుకువచ్చిన 106 జీవోను సవరించి కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ(కుడా)తో పాటు హెచ్ఎండిఏ,మున్సిపాలిటీ, కార్పొరేషన్ పరిధిలోని విలీన గ్రామాల రైతుల సాదా బైనామాల రెగ్యులరేషన్ కు అవకాశం కల్పించాలని ప్రజాసంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్ డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని గూనిపర్తి గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సాదా బైనామాలు, అన్ రిజిస్టర్డ్ డాక్యుమెంట్ల ద్వారా కొనుగోలు చేసిన పేదలతో పాటు చిన్న,సన్న కారు రైతులకు చెందిన భూములను క్రమబద్ధీకరించడానికి భూభారతి చట్టాన్ని అనుసరించి ప్రభుత్వం 106 జీవోను తీసుకురావడాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. కానీ ఈ జీవోలో రకరకాల నిబంధనలు పొందపరిచి అర్హులైన రైతులకు అన్యాయం చేస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వం తీసుకు వచ్చిన 106 జీవోను సవరించి రిజిస్ట్రేషన్ ఫీజు లేకుండా పూర్తి ఉచితంగా పేదల భూములను క్రమబద్ధీకరించాలని, గతంలో దరఖాస్తు చేసుకోని రైతులకు కూడా అవకాశం కల్పించాలని, అసైన్డ్ రైతులకు కూడా సాదా బైనమా వర్తింపజేసి పట్టాలు మంజూరు చేయాలని ఆయన కోరారు. అదే విధంగా ఎన్నో ఏండ్ల క్రింద భూములను అమ్మిన వారి నుండి లేదా వారి కుటుంబీకుల నుండి ఆపిడవిట్లు,కాన్సెంట్ తీసుకురావాలని జీవోలో పొందపరిచారని ప్రస్తుతం భూముల రేట్లు లక్షల్లో పెరిగినందున అమ్మినవారు సహకరించే పరిస్థితి లేదని కావున ఈ పద్ధతిని విరమించుకోవాలని విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో రైతు సంఘాలు ప్రజా సంఘాలు దళిత సామాజిక సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు మోరే ఐలయ్య, మోరే సారయ్య,ముత్యాల సామేలు, మిరపటి రవి,ముత్యాల తేజేశ్వర్,మిరపటి రవీందర్, ముత్యాల రాజేందర్, మోరే అంకుస్, హన్మకొండ సారయ్య, బొట్ల నాగరాజు, ముత్యాల శాంత, పెండెల కోమల, సోమిడి శైలజ, మిర్పటి కవిత, మోరే శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రబెల్లి రాజకీయ ఉనికి కోసమే రైతులపై కపట ప్రేమ.

- కేంద్ర ప్రభుత్వ వైఫల్యం వలనే యూరియా కొరత.
- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి.



రాయపర్తి న్యూస్9 సెప్టెంబర్ 13: బిఆర్ఎస్ పార్టీ నాయకులే ధర్నాగా పిలుపునిచ్చి రైతుల ధర్నాగా చిత్రిస్తున్నారని కేవలం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు రాజకీయపదం కదుపుకోవడానికి ధర్నా చేస్తున్నారని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి ఆరోపించారు. శనివారం రాయపర్తి మండల పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రైతులకు కేంద్రం యూరియా సరఫరా చేయకుండా మొండివైఖరి ప్రదర్శిస్తుందని, యూరియా కొరతపై బిఆర్ఎస్ పార్టీ నాయకులు చేస్తున్న దొంగ నిరాహార దీక్షలను చేస్తున్నారని అన్నారు రాష్ట్రంలో యూరియా కొరతకు కేంద్ర బిజెపి సర్కార్ వైఫల్యం అనని ఆరోపించారు. కేంద్రం ఇతర దేశాల నుండి యూరియా దిగుమతి చేసుకోలేకపోయారని అందువల్లే దేశవ్యాప్తంగా యూరియా కోరత ఏర్పడిందని అన్నారు. రైతుల సంక్షేమం పైన మాట్లాడే అర్హత బిఆర్ఎస్ పార్టీకి లేదని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నియోజకవర్గంలో అధికారులను అప్రమత్తం చేశారని బిఆర్ఎస్ పార్టీ నాయకులే ధర్నా చేస్తూ రాజకీయ పబ్బం గడిపిస్తున్నారని అన్నారు. రైతులు బిఆర్ఎస్ కపటమటలు నమ్మవద్దని రైతులందరికీ సకాలంలో యూరియ అందించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. రైతుల పట్ల పక్షపాతిగా ఉంటూ రైతుల అభివృద్ధి దేంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ పథకాలను చేసి దేశానికి ఆదర్శంగా ఉందని రైతుల ఆర్థిక అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హమ్యా నాయక్ మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి పర్వన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి రైతుబంధు మాజీ మండల అధ్యక్షుడు ఆకుల సురేందర్రావు రాయపర్తి టౌన్ అధ్యక్షులు మచ్చ రమేష్ మండల పార్టీ ఉపాధ్యక్షులు వల్లపు కుమార్ స్వామి మండల సీనియర్ నాయకులు మచ్చ నిలయ రాష్ట్ర ఎస్సీ సెల్ కో కన్వీనర్ కందికట్ల రాజయ్య మండల ముఖ్య నాయకులు, ఉల్లెంగల నరసయ్య మండల బీసీ సెల్ అధ్యక్షుడు మచ్చ కుమారస్వామి జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మైలారం గ్రామ పార్టీ అధ్యక్షుడు ఐరెడ్డి ఎల్లారెడ్డి మండల ముఖ్య నాయకులు కాంచనపల్లి వనజారాణి కెవ్వ కాశీనాథం మల్యాల నరసింహమూర్తి దీదావత్ రామానాయక్ భూక్య పరమేష్ గుగులోతి యాకుబ్,మునావతి రవి పట్టణ యువత అధ్యక్షుడు పీరని ప్రవీణ్, పట్టణ ప్రధాన కార్యదర్శి సోడెపు శ్రీనివాస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబాన్ని పరమశించిన రాణా ప్రతాప్ రెడ్డి.

దుగ్గొండి. సెప్టెంబర్ 13 ( న్యూస్-9): దుగ్గొండి మండలం,మహ్మదాపురం గ్రామానికి చెందిన నెదురు ప్రవళిక ఇటివల అకాల మరణం చెందిన విషయం తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్లి ప్రవళిక మృతి పట్ల సంతాపం తెలిపి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,ఆర్థిక సహాయం అందించిన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి వారి వెంట మండల అధ్యక్షులు నెదురు రాజేందర్,మహ్మదాపురం సొసైటి వైస్ చైర్మన్ పాలడుగుల జీవన్,ప్రధాన కార్యదర్శులు కాథరబాజీ చిరంజీవి,కొండపాక మధు,మండలపార్టీ ఉపాధ్యక్షులు మాధం కల్పన భాస్కర్,బూత్ అధ్యక్షులు ముద్రబోయిన రాంరాజ్, ఎద్దు కృష్ణంరాజు, సీనియర్ నాయకులు గోగుల రాజిరెడ్డి, సౌడారపు తిరుపతి, గొర్రె దూడాలు, బూర్ల రవి, ఎలకంటి నాగరాజు, నేదురు నాగరాజు, దండు నవీన్, శ్రీకాంత్, చొప్పరి శివ, నేదురు అఖిల్, ఎద్దు శ్రీధర్, తాడబోయిన వినయ్, పెండ్లి విష్ణు, రెడ్డి గణేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.



# గానుగపహాడ్ గ్రామం నుండి వాహనాలు వెళ్ళవద్దు గ్రామస్తుల ధర్నా.

జనగామ సెప్టెంబర్ 13 (న్యూస్ -9): జనగామ నుండి హుస్నాబాద్ వెళ్లే దారిలో గానుగుపహాడ్ వద్ద తాత్కాలికంగా వేసిన రోడ్డు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కొట్టుకుపోవడంతో హుస్నాబాద్ వెళ్లే బస్సులు, లారీలు గ్రామంలో నుండి వెళ్లడంతో గ్రామంలోని ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వాగు మీద ఉన్న వంతెన కూలిపోయే ప్రమాదం ఉన్నందున దడిగ సందీప్ ఆధ్వర్యంలో గ్రామస్తులు రాస్తారోకో నిర్వహించడం జరిగింది. రాస్తారోకోకు సంఘీభావం తెలిపిన గానుగుపహాడ్ చిటకోడూరు బ్రిడ్జి సాధన సమితి అధ్యక్షులు యాసారపు కరుణాకర్ మాట్లాడుతూ. కలెక్టర్, ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి నిర్లక్ష్యం,మొద్దు నిద్ర, వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని దుయ్యబట్టారు. తాత్కాలికంగా వేసిన రోడ్డుఇటీవల గూగుల్ మ్యాప్ పెట్టుకొని వచ్చిన కార్. లారీ కల్వర్టు లో పడిపోయినయి. ఇటీవల కురిసిన భారీ వర్షానికి రోడ్డు కొట్టుకుపోవడం జరిగినది. శాశ్వత పనులు చేసి ప్రజల ప్రాణాలు కాపాడాలి అన్నారు. దడిగే సందీప్ మాట్లాడుతూ పల్లా రాజేశ్వర్ రెడ్డి ఎన్నికలలో గెలవడానికి 150 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాడు అని కొమ్మూరి ప్రతాపరెడ్డి 100 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు. ఎన్నికల కోసం అని మరి 109 గ్రామాలకు వెళ్లే దారిలో వంతెన కోసం చేరి ఒక కోటి రూపాయలు ఖర్చు చేస్తే బ్రిడ్జి నిర్మాణం పూర్తి అవుతుంది అని అన్నారు. స్థానికేతరులు అయిన ఇద్దరు జనగామ మండల ప్రజల కష్టాలను పట్టించుకోవడం లేదు అని అన్నారు. కలెక్టర్ బతుకమ్మ కుంట మీదఉన్న శ్రద్ధ వేల వాహనాలు వెళ్లే హుస్నాబాద్ రహదారి మీద లేక పోవడం బాధాకరం. కలెక్టర్ గారు కమిషన్ లు వచ్చే బతుకమ్మ కుంట మీద శ్రద్ధ పెడుతున్నారు అని ఆరోపించారు. కన్నెబోయిన బాలరాజు మాట్లాడుతూ కాంట్రాక్టర్ చేస్తున్న నాసిరకం పనులతో ప్రమాదాలు జరుగుతున్నాయిఅని విమర్శించారు. కాంట్రాక్టర్ ఉదయం నుండి సాయంత్రం వరకు పనులు చెపించారు. సాయంత్రం కురిసిన వర్షానికి రోడ్డు కొట్టుకుపోయింది. పనిమంతుడు పని చేస్తే పిల్లి తొక తాకితే పందిరి కూలిపోయిన చందంగా ఉంది అన్నారు. మా గ్రామం లో నుండి భారీ వాహనాలు రావద్దు వస్తే ఉన్న బ్రిడ్జి కూలిపోతే తమకు వ్యవసాయ బావుల వద్ద కు వెళ్ళడానికి రోడ్డు ఉండదు అని అన్నారు. ఇప్పటికీ అయినా ప్రభుత్వం బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేసి ప్రయాణికుల, గ్రామస్తుల సమస్యలు తీర్చాలి. లేని యెడల ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీటీసీ కొర్ర కాల్ రాం, రైతులు, యువకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# ఇకపై సింగరేణి ఉపరితల గనుల్లో మహిళా ఆపరేటర్లు

- మహిళా జనరల్ అసిస్టెంట్లు, బదిలీ వర్కర్లకు ప్రత్యేక అవకాశం.

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో సెప్టెంబర్ 13 (న్యూస్ -9): సింగరేణి యాజమాన్యం ఓపెన్ కాస్ట్ గనుల్లో భారీ యంత్రాలపై మహిళా ఆపరేటర్లను నియమించడానికి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. సీఎండీ ఎన్. బలరామ్ ఆదేశాల మేరకు మైనింగ్ రంగంలో మహిళా సాధికారత, సమాన అవకాశాల దిశగా ఈ వినూత్న నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు శనివారం అన్ని ఏరియాలకు, విభాగాలకు సర్క్యులర్ జారీ అయింది. సింగరేణి చరిత్రలో ఇదే తొలిసారి మహిళలకు భారీ యంత్రాల ఆపరేటర్ అవతారంలో అవకాశం కల్పించడం ప్రత్యేకత. ప్రస్తుతం సింగరేణి సంస్థలో జనరల్ అసిస్టెంట్ / బదిలీ వర్కర్ గా పనిచేస్తుండాలి వయసు 35 సంవత్సరాల లోపు, విద్యార్హత కనీసం 7వ తరగతి ఉత్తీర్ణత శారీరక సామర్థ్యం కలిగి ఉండాలి. కనీసం 2-వీలర్ లేదా 4-వీలర్ డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి ఆగస్టు 2024లోపు పొందిన లైసెన్స్ కలిగిన వారికి ప్రాధాన్యత, అభ్యర్థులు సంబంధిత గని మేనేజర్ / శాఖాధిపతి / జనరల్ మేనేజర్ కు అప్లికేషన్ సమర్పించాలి జనరల్ మేనేజర్ (సి పి పి) నేతృత్వంలోని కమిటీ పరిశీలించి అర్హులను ఎంపిక చేస్తుంది ఎంపికైన వారు సిరిసిల్లలోని తెలంగాణ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డ్రైవింగ్ ఎడ్యుకేషన్ అండ్ స్కిల్స్ లో శిక్షణ పొందాలి శిక్షణ పూర్తయ్యాక నిర్వహించే ఎంపిక పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన వారికి ఈ పి ఆపరేటర్



ట్రైనీ (కేటగిరి-5) హెూదాతో సంబంధిత ఏరియాలో పోస్టింగ్ లభిస్తుంది మహిళా ఉద్యోగులు ఈ చారిత్రాత్మక అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జమాన్యం కోరుతోంది.

# బంగారు పుస్తెల తాడు దొంగ తనం కేసులో నిందితుని అరెస్టు, రిమాండు - సీఐ వేణు.

స్టేషన్ ఘనపూర్, సెప్టెంబర్ 13,(న్యూస్-9): బంగారు పుస్తెల తాడును ఎత్తుకెళ్లిన కేసులో నిందితుడుని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు స్టేషన్ ఘనపూర్ సీఐ వేణు తెలిపారు. స్థానిక పోలీసు స్టేషన్లో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జల్సాలకు అలవాటుపడిన జాఫర్ గడ్ మండలం కూనూర్ కు చెందిన కుక్కల రాంబాబు దొంగ తనాలకు పాల్పడుతూ తన జీవనాన్ని కొనసాగిస్తున్నాడు. ఈ క్రమంలోనే ఓ దొంగ తనం చేసి తప్పించుకుని తిరుగుతున్న సందర్భంలో స్థానిక పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమాన స్పదంగా ఉన్న రాంబాబును అదుపులోకి తీసుకుని విచారించగా నేరం అంగీకరించినట్లు సీఐ తెలిపారు.వెంటనే నిందితుడిని అదుపులోకి తీసుకొని అరెస్టు చేసి రిమాండుకు తరలించామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన పూర్తి వివరాలను వెల్లడించారు. కుక్కల రాంబాబు తండ్రి కొమురయ్య, వయస్సు: 35 సం.లు, కులం: ముదిరాజ్, వృత్తి: వ్యవసాయం, %R/o% కూనూర్ గ్రామం, జఫ్ఫర్గడ్ మండలం, జనగాం జిల్లా. ఇతనికి వివాహం అయి ఇద్దరు పిల్లలు ఉన్నారు. భూమిని కౌలుకు తీసుకొని వ్యవసాయం చేసుకుంటూ వారి గ్రామంలోనే బ్రతుకుతున్నాడు. గత సంవత్సరం నుండి మొబైల్ ఫోన్ లో ఆన్ లైన్ లో బెట్టింగులకు అలవాటు పడి మరయు చెడు అలవాట్లకు అలవాటు పడి ఆన్ లైన్ లో డబ్బులు పోగొట్టుకుని. సులభంగా డబ్బులు సంపాదించాలని దొంగతనాలు చేయడం ప్రారంభించి, అదేక్రమంలో ఈ సంవత్సరం ఫిబ్రవరిలో స్టెషన్ ఘనపూర్ లో ఒక వ్యక్తి బైక్ డెక్కిలో 70,000/- రూపాయలు పెట్టుకుని కిరాణం షాపులోకి వెళ్లి వచ్చేసరికి అట్టి 70,000/- రూపాయలను దొంగిలించినాడు. అట్టి కేసులో వారం రోజులు జైలుకు వెళ్ళినాడు. జైలు నుండి వచ్చిన అనంతరం తిరిగి మళ్ళీ తేది: 04.09.2025 రోజున సముద్రాల గ్రామానికి చెందిన ఇద్దరు బార్య భర్తలు TVS XL బండిపై యూరియా బస్తా తీసుకొని స్టెషన్ ఘనపూర్ నుండి సముద్రాలకు వెళ్ళుచుండగా విశ్వనాదపురం గ్రామ సమీపంలోకి వెళ్ళగానే సదరు రాంబాబు తన బైక్ పై వెళ్లి TVS XL బండిపై వెనకాల కూర్చున్న మహిళ మెడలోని బంగారు పుస్తెల త్రాడు 3 ట తులాలు 1,20,000/- విలువ గల దానిని దొంగిచుకొని వెళ్ళినాడు.



ఘనపూర్ పోలీస్ స్టేషన్ %WSI% మనీష తన సిబ్బంది తో 12.09.2025 రోజున సాయంత్రం 4:00 గంటలకు ఘనాపూర్ శివాజీ సెంటర్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానస్పదంగా బైక్ పై ఒక వ్యక్తి రాగా అతన్ని ఆపి అడుగగా తను కుక్కల రాంబాబు అని చెప్పి తన నేరాన్ని ఒప్పుకొని తన జేబులో ఉన్న బంగారు పుస్తెల త్రాడు దొంగిలించినదేనని మరియు అట్టి నేరం చేయడానికి వాడిన బైక్ ఇదేనని చూపించగా అది గ్లామర్ బైక్ నెం. %టూ-27-ూ%-9683 గా కలదు. అట్టి బంగారు పుస్తెల త్రాడును మరియు తన బైక్ ను స్వాదినం చేసుకోన్నం. ఇట్టి వ్యక్తిని జుడిషియల్ రిమాండు కొరకు కోర్ట్ లో హాజరు పరుచుటకు ఎస్కోర్ట్ ద్వారా పంపించడం జరిగిందని సీఐ తెలిపారు. సమావేశం లో ఘనపూర్ ఎస్సై లు వినయ్ కుమార్, మనీషా, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై పోరాడే కమ్యూనిస్టులను ఎవరు అంతమొందించలేర. - సిపిఐ పార్టీ జనగామ జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సిహెచ్ రాజారెడ్డి.

రఘునాథపల్లి, సెప్టెంబర్ 13: కమ్యూనిస్టులను కేంద్రం అంతమొందించాలని చూస్తుందని,ప్రజా సమస్యలపై పోరాడే కమ్యూనిస్టులను ఎవరు చంపలేరని సిపిఐ పార్టీ జనగామ జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సిహెచ్ రాజారెడ్డి ఉద్ఘాటించారు. శనివారం తెలంగాణ రైతాంగ పోరాట వారోత్సవాల్లో భాగంగా మండలంలోని గబ్బెట గ్రామంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి కావటి యాదగిరి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ పార్టీ జనగామ జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సిహెచ్ రాజారెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని గంగసాని గోపాల్ రెడ్డి,గంగసాని సత్యపాల్ రెడ్డి స్థూపానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ....... ఆనాడు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టుల పాత్ర మరువలేనిది అన్నారు.కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం "ఆపరేషన్ కగార్" పేరుతో మావోయిస్టులను ఆదివాసీలను ఎన్కౌంటర్ల పేరుతో అంతమొందిస్తూ అక్కడ ఉన్న ఖనిజ సంపాదను అంతా కార్పొరేట్ దిగ్గజాలైన అంబానీ, ఆధానీలకు దోచి పెట్టాలని చూస్తుందని అయన తెలియజేసారు.ప్రజా సమస్యలపై పోరాటం చేసే కమ్యూనిస్టులను ఎవరు అంతమొందించలేరని అయన పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ రాష్ట్ర నాయకురాలు పాతూరి సుగుణమ్మ,సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆకుల శ్రీనివాస్,జిల్లా కమిటీ సభ్యులు సోమయ్య, సోమయ్య, యాకూబ్,మల్లేష్, ప్రశాంత్,సిపిఐ మండల సహాయ కార్యదర్శి కందుకూరి మల్లేశం, గ్రామ కార్యదర్శి గుండ్ల మురళి, చిట్టాలు ఉప్పలయ్య,జనిగల అంజయ్య,మండల



నాయకులు దామెర అబ్బయ్య,నాల్కపల్లి దయాకర్, పసుల డానియల్, ఆనందం తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా మారిన హైవే రోడ్డు.





న్యూస్ 9, సెప్టెంబర్ 13, ఆందోల్ ప్రతినిధి: హైవే రోడ్డుపైన గుంతలు పడిన 15 రోజులు అవుతున్న పట్టించుకోని హైవే కాంట్రాక్టర్ హైవేపై ఇన్ని రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ పట్టించుకోకపోవడం వలన ప్రయాణికులు ఇబ్బందిగా మారిందని తెలిపారు, ఇది ఇలా ఉండగా రోడ్డు ప్రక్కనే పండ్లు పెట్టుకొని అమ్ముతున్నారు అక్కడనే వాహనాలు ఆపి పండు కొనుక్కుంటున్నారు, దీనివలన వాహనదారులకు ప్రయాణికులకు ఇబ్బందిగా మారుతుందని ఆయనకు తెలిపారు ఇప్పటికైనా పట్టించుకోని హైవే రోడ్డు తొందరగా వేయాలని కోరుతున్నారు.

# రిటైర్డ్ ఉపాధ్యాయుడు కొంతం కిష్టయ్య మృత దేహానికి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే రాజయ్య.



స్టేషన్ ఘనపూర్, సెప్టెంబర్ 13,(న్యూస్-9): చిల్పూర్ మండలం,పల్లగుట్ట గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు కొంతం కిష్టయ్య శనివారం మరణించగా గ్రామానికి చేరుకున్న స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య వారి స్వగృహానికి వెళ్లి కిష్టయ్య పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. కిష్టయ్య తన ఉద్యోగ జీవితంలో ఎంతో మంది విద్యార్థులకు ఆదర్శంగా నిలిచారని ఆయన కొనియాడారు. అలాంటి ఉపాధ్యాయుడు నేడు దూరం కావడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన అడుగు జాడల్లో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అందుబాటులో ఉన్న మాజీ ప్రజా ప్రతినిధులు పార్టీ ప్రతినిధులు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు కొండ రమేష్ యాదవ్ జన్మదిన శుభాకాంక్షలు.



న్యూస్ 9 సెప్టెంబర్ 13, ఆందోల్ ప్రతినిధి: ఆపూరూప సౌందర్యం... ప్రేమ ఆత్మీయత... భక్తి భావం, అధ్యాత్మిక చింతన జన్మించినది నిరుపేద కుటుంబం ఐనా... విద్యాభ్యాసం అంతా ప్రభుత్వ పాఠశాలే... పట్టు వదలని, విక్రమార్కునిలా.. చదువులో పెద్దగా రాణించక పోయినా వ్యాపార రంగంలో ఎంచుకున్న లక్ష్యం సాధించడం కోసం కష్ట, నష్టాలను ఎన్నో చవిచూసి... ఎక్కడ భయాందోళన చెందకుండా ఆత్మ విశ్వాసంతో తాను అనుకున్న లక్ష్యం కోసం నిరంతరం శ్రమ పడి నలుగురు శభాష్... అనే విదంగా కొండ రమేశ్ యాదవ్ చిన్న వయస్సులో మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించారు. కొండ రమేశ్ యాదవ్ జన్మదినం నేడు! ప్రతి ఒక్కరిని ప్రేమ, ఆప్యాయతతో పలకరింత ఎప్పుడు ముఖంలో చిరునవ్వు... చిన్న పెద్ద తారతమ్యం లేకుండా ఆత్మీయతతో పలకరింత కొండ రమేశ్ అని చెప్పుక తప్పదు! మీ భవిష్యత్తు మరింత శోభాయమానంగా, ఉన్నతంగా, మీరు మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించి, సంపూర్ణ ఆరోగ్యంగా, నిండు నూరేళ్ళు సంతోషంగా ఉండాలని ఆశిస్తూ... పుట్టినరోజు శుభాకాంక్షలు బతుకమ్మ రిపోర్టర్ రమేశ్.

# పిఎం మోడీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించాలి.

- ఈ నెల 17న తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు నిర్వహించాలి.
- బిజెపి పాలకుర్తి అసెంబ్లీ కన్వీనర్ పూసల శ్రీమన్ .



రాయపర్తి న్యూస్9 సెప్టెంబర్ 13: రాయపర్తి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు నూనె అనిల్ యాదవ్ ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన పురస్కరించుకొని సేవా పక్షం కార్యశాల సన్నహ సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి అసెంబ్లీ కన్వీనర్ పూసల శ్రీమన్ హాజరై వారు మాట్లాడుతూ నరేంద్ర మోది జన్మదినం సందర్భంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు పక్షం రోజులపాటు రాష్ట్ర పార్టీ ఇచ్చిన వివిధ సేవా కార్యక్రమాలు, మండల కేంద్రంలో, గ్రామాలలో విజయవంతంగా నిర్వహించాలి అని అన్నారు. అలాగే సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం రోజున అలాగే, నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా మెగా రక్తదాన శిబిరాలు తో పాటు స్వచ్ఛభారత్ కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.అదేవిధంగా ఈ రైతు వ్యతిరేక కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల రైతులకు వరి కి ఇస్తానన్న బోనస్ ఇవ్వలేదు, రుణమాఫీ అందరి రైతులకు కాలేదు, యూరియా లభించక రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారని అన్నారు. గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు జరగడం లేదన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో రెడ్డి అభ్యర్థి ని నిలబెట్టినవారు తెలంగాణ రాష్ట్రం లో బీసీ రిజర్వేషన్ ఏర్పాటు చేస్తానంటే నమ్ముతారా అని, ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతోనే ఎలక్షన్లు నిర్వహించడం లేదని అన్నారు ఈ ప్రభుత్వానికి ప్రజలపై చిత్తశుద్ధి లేదని తెలియజేశారు కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు గడ్డం నరేందర్ కనిగంటి కృష్ణారెడ్డి యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన గందుల శ్రావణ్ యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రాపాక ప్రశాంత్ మండల ప్రధాన కార్యదర్శులు మందపురి రాజు నిమ్మల అనిల్ మాజీ ప్రధాన కార్యదర్శి బూరుగు నవీన్ యువమోర్చా జిల్లా అధికార ప్రతినిధి పెండ్యాల గణేష్ మండల ఉపాధ్యక్షులు చిర్ర నాగరాజ్ యువ మోర్చ మండల అధ్యక్షులు మంచాల సుమన్ ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు గారే అశోక్ మండల కార్యదర్శి మందపూరి రాజశేఖర్ బిజెపి మండల నాయకులు వాసం ప్రశాంత్ బండారి దినేష్ తదితరులు పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# చెంచుపల్లి గ్రామస్తులకు ప్రభుత్వ భూమిలో ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇస్తా..

- పేద ప్రజల అభ్యున్నతే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ లక్ష్యం..
- చెంచుపల్లిలో రూ 143 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గండ్ర...





రేగొండ,సెప్టెంబర్13( న్యూస్-9): ఆధునిక యుగంలో అత్యంత దయానికంగా జీవిస్తున్న చెంచుపల్లె గ్రామస్తులకు ప్రభుత్వ భూమిలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. పేద ప్రజల అభ్యున్నతి సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, సంక్షేమ పథకాలు ప్రతి అరుగుడు దాక తీసుకువెళ్లేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే గండ్ర చెంచుపల్లెలో చెంచులకు భరోసా కల్పించారు. గోరి కొత్తపల్లి మండలంలోని చెంచుపల్లి గ్రామానికి సౌకర్యం కలిపించే రహదారి నిర్మాణానికి ఐటీడీఏ సహకారంతో రూ.143 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే జీఎస్సార్ అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు. ప్రభుత్వం కొత్తగా మంజూరు చేసిన 16 మంది రేషన్ కార్డు లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందజేసిన ఎమ్మెల్యే అందజేశారు.భూపాలపల్లి నియోజకవర్గం కొత్తపల్లిగోరి మండలం చెంచుపల్లి గ్రామస్తులకు ప్రభుత్వ భూమిలో ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. చెంచుపల్లి గ్రామంలో ఐటీడీఏ నిధులు రూ.143.19 లక్షలతో చెంచుపల్లి నుండి ఆర్ అండ్ బీ రోడ్డు రేగొండ మండల కేంద్రం వరకు నూతన బీటీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి ముఖ్య అతిథిగా హాజరై, టెంకాయ కొట్టి అట్టి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం అక్కడ ఏర్పాటుచేసిన వేదికపై గ్రామానికి చెందిన మొత్తం 16 మంది రేషన్ కార్డు లబ్ధిదారులకు రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల సమగ్రాభివృద్దే ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రతి పథకం నిజమైన లబ్ధిదారులకు చేరేలా కృషి చేస్తానని అన్నారు. ప్రజల కోసం రూపొందించిన సంక్షేమ పథకాలు పారదర్శకంగా అమలు అవుతూ, అర్హులందరికీ న్యాయం జరిగేలా అధికారులతో సమన్వయం చేస్తానన్నారు. చెంచుపల్లి గ్రామం ప్రభుత్వ భూమిలో చెంచుపల్లి గ్రామ అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. పదేళ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ కొత్త రేషన్ కార్డుల కోసం కార్యాలయాల చుట్టూ ప్రజలను చెప్పులరిగేలా తిప్పించుకొని ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రచార ప్రభుత్వం ఏర్పడ్డాక పేదలకు రేషన్ కార్డులు ఇస్తుంటే, అది చూసి ఓర్చుకోలేక ప్రభుత్వంపై తప్పుడు విమర్శలు చేస్తున్నారని ఎమ్మెల్యే మండిపడ్డారు. అధికారంలో ఉన్నప్పుడు మహిళల, పేదల సంక్షేమం గుర్తుకు రానివారు, అధికారం కోల్పోయాక మహిళలు పేదల సంక్షేమం గురించి సన్నాయి నొక్కులు నొక్కుతుండడం విడ్డూరంగా ఉ ఒదన్నారు. చేతిలో చిల్లిగవ్వ లేకుండా గత ప్రభుత్వ పాలనలో ఆర్టీసీ బస్సుల్లో మహిళలు తిరిగే పరిస్థితి లేకుండేదని, కానీ, అత్యవసర పరిస్థితుల్లో ఫ్రీగా బస్సు ఎక్కి తిరిగే పరిస్థితి ప్రస్తుతం మహిళలకు ప్రజా ప్రభుత్వం కల్పించిందన్నారు. ఫ్రీ జర్నీ పథకమే కాకుండా, మహిళా సంఘాల ద్వారా బ్యాంకు లీకేజీ రుణాలు అందజేస్తూ, ఆర్టీసీ బస్సులకు ఓనర్లను చేయడమే కాకుండా, పెట్రోల్ బంకులకు ఓనర్లను కూడా చేస్తున్నామన్నారు. ప్రభుత్వం ఇస్తున్న రుణాలను వృధా చేయకుండా, మంచిగా సద్వినియోగం చేసుకొని, అభివృద్ధి పథంలో స్వయం సహాయక సంఘాల నడుపు కోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కొత్తపల్లిగోరి, రేగొండ మండల ప్రజా ప్రతినిధులు, పలువురు కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ఉన్నారు. ఈ సందర్భంగా చెంచుపల్లి గ్రామానికి కావాల్సిన మౌలిక సదుపాయాలను కల్పించాలని ఎమ్మెల్యే గండ్రను కోరగా అన్ని సౌకర్యాలను కలిగించే చెప్పలేను ఆదర్శంగా తీర్చిదిద్దుతానాన్ని ఎమ్మెల్యే భరోసా కల్పించారు.ఎమ్మెల్యే గండ్ర వెంట ఐటీడీఏ అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి కె నరేష్, మండల పార్టీ అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య,సూధనబొయిన ఓం ప్రకాష్, జిల్లా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గుటోజు కృష్ణయ్య, ఆలయ చైర్మన్ ములకనూరు బిక్షపతి,కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకులు పుల్లూరి బాబురావు, పున్నం రవి, టౌన్ అధ్యక్షులు ఏనుగు రవీందర్ రెడ్డి,వీరబ్రహ్మం, మేకల బిక్షపతి, తోకల సురేందర్ రెడ్డి, మహమ్మద్ సాబీర్, గంగుల రమణారెడ్డి, ఎడ్ల మల్లారెడ్డి, వావిలాల రమేష్, బండి మల్లయ్య,అల్లె దేవేందర్, నాగపురి శ్రీనివాస్, మొట్ట కిరణ్, నిమ్మల విజేందర్, చల్లగురువుల సుదర్శన్, ముద్దమల్ల రవి, మైస బిక్షపతి, పట్టెం శంకర్, కోయిల క్రాంతి, మాజీ సర్పంచ్లు బొజ్జం రవి, కట్ల చిన్ని, శంకరయ్య, నాంసాని రాంబాబు తదితర గ్రామాలకు చెందిన మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కాంగ్రెస్ అభిమానులు పాల్గొన్నారు.

# సేవా పఖ్వాడ పేరిట దేశ వ్యాప్త సేవలు.

- ప్రకృతి మరియు పర్యావరణ పరిరక్షణ లక్ష్యం.
- పక్షం రోజులు సాగనున్న సేవలు...
- ఇనుగుర్తి మండల కేంద్రం లో ప్రారంభం.
- హాజరైన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఒద్దిరాజు రాం చందర్ రావు, మండల అధ్యక్షులు దుంపల సందీప్..



ఇనుగుర్తి సెప్టెంబర్ 14(న్యూస్-9): స్వదేశీ, ఆత్మ నిర్భార్ పేరిట దేశ ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశ్యం తో సేవా పఖ్వాడ కార్యక్రమం ను ఇనుగుర్తి మండల కేంద్రం లో మండల అధ్యక్షులు దుంపల సందీప్ సమక్షంలో కార్యక్రమం ను ప్రారంభించగా ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఒద్దిరాజు రామచందర్ రావు, జిల్లా కౌన్సిల్ మెంబర్ పోలేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా కార్యవర్గ సభ్యులు కాల్సాని ప్రభాకర్ రెడ్డి, జిల్లా నాయకులు పల్లె సందీప్,మండల ఉపాధ్యక్షులు ధరావత్ బాల్ నాయక్,గాయపు సురేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు కామినేని బాలరాజు,కార్యదర్శి కుళ్ల వెంకన్న మరియు గోన శీను,ఎస్టీ మోర్చా మండల అధ్యక్షులు సపవట్ సురేష్,చిట్యేంద్ర ఇన్చార్జ్ లావుడియా బాలు వివిధ కార్యకర్తలు నాయకులు పాల్గొనడం జరిగింది.

# యూరియా దొరకక రైతు ఆత్మహత్యాయత్నం.

- నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స.
- రైతులు ధైర్యంగా ఉండాలి మాజీ ఎమ్మెల్యే పెద్ది.



నర్సంపేట సెప్టెంబర్ 13 (న్యూస్ 9 ): యూరియా బస్తాల కోసం తిరిగి తిరిగి అలసి సొలసిపోయిన రైతు చివరికి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ సంఘటన శనివారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి ... కొత్తగూడ మండల కేంద్రానికి చెందిన మల్లెల నరసయ్య అనే రైతు గత నెల రోజులుగా యూరియా బస్తాల కోసం తిరిగి తిరిగి అలసిపోయి పంట చేతికస్తుందో లేదో పెట్టిన పెట్టుబడి తిరిగి రాదనే మనస్థాపనతో వ్యవసాయ పొలం వద్దకు వెళ్లి గడ్డి మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. చుట్టుప్రక్కల వాళ్లు గమనించిన రైతులు నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆస్పత్రికి వెళ్లి నరసయ్యను పరామర్శించి ఆయనకు అందుతున్న వైద్యం గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఈ సందర్భంగా నర్సంపేట మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ నెల రోజుల నుండి యూరియా కొరతతో రైతులు తీవ్ర మానసిక వేదనకు గురి అవుతున్నా స్థానిక ఎమ్మెల్యేలు మంత్రులు ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరమన్నారు. ఇలాంటి అసమర్థ ప్రభుత్వం వల్లనే రైతులకు ఇలాంటి దుస్థితి ఎదురవుతుందన్నారు. యూరియా దొరకక పంట నష్టపోయిన రైతులు ఎవరు అధైర్యపడవద్దని పంటల కంటే కూడా ప్రాణాలు ముఖ్యమన్నారు. రైతులు ఎవరు ఆధైర్య పడొద్దు ధైర్యంగా నిలబడి ప్రభుత్వంతో కొట్లాడి పంటలను కాపాడుకోవాలి. రైతులు తమ పంటలను కోల్పోయి అధైర్యపడి ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి రావడానికి ప్రధాన కారణం ప్రభుత్వం అసమర్ధతే. స్థానిక మంత్రి సీతక్క తన నియోజకవర్గ రైతులను కాపాడుకునే స్థితిలో లేకపోవడం దురదృష్టకరం .ఇప్పటికైనా రైతులకు అదనంగా యూరియా అందించి పంటలను, రైతులను కాపాడుకోవాలని మంత్రి సీతక్కకి విజ్ఞప్తి చేస్తున్నాను.రైతుల ఈ దుస్థితికి కారణమైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ,స్థానిక మంత్రి సీతక్క వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రైతంగానికి విజ్ఞప్తి చేస్తున్నాను పోరాడుదాం ఎదురు తిరుగుదాంవకానీ ఆత్మహత్యలు చేసుకోవద్దు బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడు రైతులకు అండగా ఉంటుందని తెలిపారు. వరంగల్ ఉమ్మడి జిల్లాలో యూరియా తీవ్రతకు ఎక్కువగా ఉందన్నారు. పాలిచ్చే తల్లులు కూడా యూరియా కోసం క్యూ లైన్ లో నిలబడే పరిస్థితి ఉందన్నారు. మంత్రి సితక్క ముఖ్యమంత్రికి మీరు చాలా దగ్గర ఈ ప్రాంతానికి వందనాలు లారీల యూరియా తెచ్చే ప్రయత్నం చేశారా అని ప్రశ్నించారు. ఈరోజు ఉమ్మడి వరంగల్ జిల్లాలో యూరియా యూరియా కోసం పోరాటం పోరాటాలు చూసుకుంటే తెలంగాణ ఉద్యమం పోరాటాల కంటే తీవ్రంగా పోరాటాలు చేస్తున్న రైతులు రైతులకు 50 వేల రూపాయల నష్టపరిహారం చెల్లించాలి లేకపోతే ఎమ్మెల్యేలు మంత్రులను గ్రామాల్లో తిరుగనివ్వం అని అన్నారు. రోజుకు ఒక ప్రకటన చేస్తు రైతులకు సరిగా యూరియా అందించని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు వెంటనే రాజీనామా చేయాలనీ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామి నాయక్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు నాగేల్లి వెంకటనారాయణ గౌడ్, కొత్తగూడ మండల పార్టీ అధ్యక్షుడు వేణు, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి వేనుముద్దుల శ్రీధర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ దేవోజు సదానందం, వార్డ్ అధ్యక్షులు ఇతర మండల పార్టీ నాయకులు క్లస్టర్ బాధ్యతలు పాల్గొన్నారు.

# చలో ప్రజా భవన్ విజయవంతం చేసిన కాంట్రాక్ట్ కార్మికులకు విప్లవ జేజేలులిమంత్రుల ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి జేఏసీ నాయకులు.




సెప్టెంబర్ 13 రామగుండం న్యూస్ 9: సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులంతా అనేక నిర్బంధాలను దాటుకొని చలో ప్రజా భవన్ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన కాంట్రాక్టు కార్మికులందరికీ జాయింట్ యాక్షన్ కమిటీ విప్లవ జేజేలు తెలియజేశారు. లిఈ సందర్భంగా రామగుండం రీజియన్ గోదావరిఖనిలో జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు వేల్పుల కుమారస్వామి (సి ఐ టి యు), తోకల రమేష్ (టి యు సి ఐ), మద్దెల శ్రీనివాస్ (టి సి కె యస్), ఈసంపల్లి రాజేందర్(టి యు సి ఐ) మాట్లాడుతూ సింగరేణిలో కాంటాక్ట్ కార్మికులకు శ్రమతోనే లాభాలు వస్తున్నాయని, వారికి 20 వేల లాభాల వాటా చెల్లించాలని, రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన కనీస వేతన జీఒల విడుదలలో కూడా జాప్యం జరుగుతున్నదని ఫలితంగా కాంట్రాక్ట్ కార్మికుల యొక్క వేతనాలు పెరగడం లేదని వారు తెలియజేశారు. ఇతర ప్రభుత్వ పరిశ్రమంలో చెల్లిస్తున్న విధంగా సింగరేణిలో కూడా జీవో కు అదనంగా వేతనాలను చెల్లించాలని దీని మూలంగా రాష్ట్ర ప్రభుత్వంపై ఒక రూపాయి కూడా భారం పడదని వారు తెలియజేశారు. సింగరేణి సాధిస్తున్న లాభాలను కాంట్రాక్ట్ కార్మికులకు శ్రమ ఉన్నదని దానికి అనుగుణంగానే 20 వేలు లాభాల వాటా చెల్లించాలని వారు కోరారు. గతంలో సింగరేణి యాజమాన్యం హామీ ఇచ్చినటువంటి సెలవులు ఈఎస్ఐ, క్యాటగిరి ఆధారంగా వేతనాలు తదితర సమస్యల పరిష్కారంలో యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని వారు తెలియజేశారు. కార్మికుల వినతి పై స్పందించిన ఉపముఖ్య మంత్రి సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికుల యొక్క శ్రమ ఉన్నదని దానికి అనుగుణంగా వారి యొక్క వేతనాలు పెంచేందుకు,లాభాల వాటా పెంచెందుకు, ఇతర అన్ని రకాల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. దీనికొసం అవసరమైతే అన్ని కార్మిక సంఘాలను పిలిచి యాజమాన్యం సమక్షంలో చర్చలు జరుపుతానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాంతో కలిసి జేఏసీ నాయకత్వం సింగరేణి సి & ఎండి ఎన్ బలరాం నాయక్ మరియు కార్మిక శాఖ మంత్రి జి వివేక్ వెంకట స్వామి ని కలిసి సింగరేణి కాంటాక్ట్ కార్మికుల సమస్యలు కనీస వేతనాలు జి.ఒల పై చర్చించారు. కార్మిక శాఖ మంత్రి జి. వివేక్ వెంకటస్వామి స్పందిస్తూ త్వరలోనే రాష్ట్రంలో కాంట్రాక్ట్ కార్మికుల యొక్క వేతనాలను పెంచుతామని. రాష్ట్ర ప్రభుత్వం పెంచాల్సిన వేతనాలను పెంచిన అనంతరం సింగరేణిలో అదనంగా చెల్లించాల్సాన వేతనాల గురించి చర్చిస్తామని. మిగతా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సింగరేణి సి & ఎండి బలరాం నాయక్ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన గైడ్లైన్స్ అనుగుణంగా వేతనాలు అమలు చేస్తామని మిగతా సమస్యలైన ఈఎస్ఐ అమలు, పెయిడ్ హాలిడేస్ , 15 లక్షల నష్టపరిహారం కేటగిరి ఆదారంగా వేతనాలు చెల్లించడం తదితర అంశాలను త్వరలోనే పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు మంత్రులు, సి & ఎండి కాంటాక్ట్ కార్మికుల సమస్యలపై స్పందించి హామీలు ఇచ్చినందుకు సింగరేణి కాంటాక్ట్ కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటి ధన్యవాదాలు తెలియజేశారు . ఇచ్చిన హామీలను అమలు చేయని , పక్షంలో హామీల అమలు కోసం భవిష్యత్ పోరాటాలకు కార్మికుల సిద్ధంగా ఉండాలని సింగరేణి కాంటాక్ట్ కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ కాంట్రాక్ట్ కార్మికులకు పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమానికి సింగరేణి కాంటాక్ట్ కార్మికుల సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

# సంక్షేమ హాస్టళ్ళ వర్కర్ల సమస్యలు పరిష్కారించాలంటూ రిలే నిరాహార దీక్షలు.



మహాదేవపూర్. సెప్టెంబర్ 13.(న్యూస్ 9): రాష్టంలోని సంక్షేమ హాస్టళ్ళ లో డెలివైజ్ గా పనిచేస్తున్న వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 64 జీవో ను వెంటనే రద్దు చేసి జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లించాలని గిరిజన ఆశ్రమ పాఠశాలలో హాస్టల్స్ లలో పనిచేస్తున్న డైలీ వైస్ కాంటినెంట్ పార్ట్ టైం వర్కర్లు డిమాండ్ చేశారు. శనివారం మహాదేవపూర్ లోని గిరిజన బాలురవసతి గృహం ఆవరణలో రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం చెల్లిస్తున్న వేతనాలను కాదని గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం జీవో 64 ను ప్రవేశపెట్టిందని దీంతో గత ఐదు సంవత్సరాలుగా తమ జీతాల్లో కోత విధించబడుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. 64 జీవో అమలు ద్వారా వివిధ కేటగిరీలలో విధులు నిర్వహిస్తున్న కార్మికులకు నాలుగు నుండి 15 వేల వరకు కోతపడుతుందని దీంతో నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మం,నాగర్ కర్నూల్, మహబూబాబాద్, జిల్లాలలో పని చేస్తున్న వర్కర్ల తొమ్మిది నెలల జీతాలలో కోత విధించి చెల్లించడంతో ఒక్కొక్క కార్మికుడు 45 వేల నుండి లక్ష రూపాయల వరకు నష్టపోయారని పేర్కొన్నారు. 64జీవో ను రద్దు చేయాల్సిందిగా ఖమ్మం జిల్లా కలెక్టర్ గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ లకు లేఖలు అందించిన ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం బాధాకరమని అన్నారు. 212 జీవోను సవరించి 2014 నాటికి ఐదు సంవత్సరాల సర్వీస్ ఉన్న వారందరినీ పర్మినెంట్ చేయాలని, అవుట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలని జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లించాలని పెండింగ్ వేతనాలు చెల్లించుటకు ట్రెజరీలకు తగు ఆదేశాలు ఇవ్వాలని గత సమ్మె కాలపు వేతనాలు చెల్లించి మరణించిన కార్మికుల కుటుంబ సభ్యులకు నియామకాలు చేపట్టాలని విద్యార్థులతో పాటు కార్మికులకు రెండు జతల యూనిఫామ్ ఐడి కార్డు ఇవ్వాలని 12 నెలలకు వేతనాలు అందిస్తూ దసరా సెలవులు సంక్రాంతి వేసవి సెలవులకు చెల్లించాలని 10 లక్షల ప్రమాద బీమా కల్పించాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు ఇవ్వాలని వేతనంతో కూడిన వారాంతపు సెలవులు అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ రిలే నిరాహార దీక్షలో జిల్లా అధ్యక్షుడు తులసి రామ్ ఉపాధ్యక్షుడు శ్రీను ఎండి ఖదీర్ పాపక్క లక్ష్మి జావిద్ వీరస్వామి రాజమ్మ సారక్క శ్యామల భాగ్య సరోజన రాజు లక్ష్మి పుష్ప తదితరులు పాల్గొన్నారు